# దుబ్బాక గడ్డ.. గులాబీ అడ్డా

**దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి**



ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న 'మేమున్నాం' కేఆర్ఆర్ సంస్థ వ్యవస్థాపకుడు కోమటిరెడ్డి రజినీకాంత్‌రెడ్డి

దుబ్బాక, అక్టోబర్ 16: ఉద్యమాల పురిటిగడ్డ దుబ్బాకలో ఎగిరేది గులాబీ జెండానేనని, ఈ గడ్డ బీఆర్ఎస్ అడ్డా అని దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీని సాధించి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇద్దామన్నారు. సోమవారం దుబ్బాకలో రజనీకాంత్‌రెడ్డి ఫంక్షన్ హాలులో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో 'మేమున్నాం' కేఆర్ఆర్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు కోమటిరెడ్డి రజనీకాంత్‌రెడ్డి తన అచనుచరులు, అభిమానులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. వారితో పాటు రాజక్కపేట, పద్మశాలిగడ్డ, చెల్లాపూర్లకు చెందిన సూమారు 5 వందలకు పైగా యువకులు, మహిళలు బీఆర్ఎస్‌లో చేరారు. రజనీకాంత్‌రెడ్డితో పాటు అతడి అనుచరులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. రజినీకాంత్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం శుభపరిణామమన్నారు. బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు గత ఉప ఎన్నికల్లో ఎన్నో వాగ్ధానాలు చేశాడు. అందులో ఏ ఒక్కటైనా నెరవేర్చడా అని ప్రశ్నించారు. దుబ్బాకలో రూపాయి అభివృద్ధి చేయని ఓ అసమర్థ ఎమ్మెల్యేగా రఘునందన్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. దొంగ హామీలతో మళ్లీ మోసగించేందుకు రఘునందన్ మరో వేషంతో వస్తున్నాడని, ఆయన మాటలకు మోసపోవద్దని సూచించారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మేనిఫెస్టోను చూసి ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగిందన్నారు. మేనిఫెస్టోలోని ప్రతి అంశం పేదల సంక్షేమం కోసమే ఉన్నదన్నారు. అనంతరం కేఆర్ఆర్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు కోమటిరెడ్డి రజనీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, దుబ్బాకలో బీఆర్ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపు ఖాయమైనట్లేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దుబ్బాక జడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మనోహర్‌రావు, వెంకటనర్సింహారెడ్డి, సోలిపేట సతీశ్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, భూంరెడ్డి, వంగ బాల్‌రెడ్డి వంశీ, రాజిరెడ్డి, బంగారయ్య, మహేశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో సిద్దిపేట నంబర్‌వన్

**ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్, అక్టోబర్ 16: అభివృద్ధిలో సిద్దిపేట దేశంలోనే నంబర్‌వన్‌గా మారిందని, సీఎం కేసీఆర్ సహకారం, మంత్రి హరీశ్‌రావు నిరంతర కృషితోనే ఇదంతా సాధ్యమైందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్‌లోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. సబ్బండ వర్గాలు హర్షించేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో ఉందని, ప్రజలకు కేసీఆర్ పాలనపై సంపూర్ణ విశ్వాసం ఉన్నదన్నారు. కేసీఆర్ వెంటే రాష్ట్ర ప్రజలున్నారని, మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసం ప్రలోభాలకు పాల్పడతారని, అలాంటి వారి మాటలను నమ్మొద్దన్నారు. కాంగ్రెస్ హయాంలో ఉన్న రూ.200ఫింఛన్‌ను సీఎం కేసీఆర్ రూ.2,000 పెంచి ఇస్తున్నారన్నారు. తెలంగాణలో విద్య, వైద్యం, ఇరిగేషన్, తాగునీటి సరఫరా రంగాల్లో మార్పులు తీసుకొచ్చారన్నారు. గజ్వేల్‌లో మూడోసారి కేసీఆర్‌కు లక్ష ఓట్ల మెజార్టీ తగ్గకుండా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కేసీఆర్ రాకతోనే గజ్వేల్‌లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. గజ్వేల్ నియోజకవర్గ ఎన్నిల ఇన్‌చార్జిగా తనను నియమించిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జడ్పీటీసీ మల్లేశం, వైస్ చైర్మన్ జకియొద్దీన్, పార్టీ మండల అధ్యక్షుడు మధు, కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, నాచారం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి పాల రమేశ్‌గౌడ్ తదితరులున్నారు.

# మంత్రికి రెడ్డి సంఘం మద్దతు

**మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు**



మంత్రి హరీశ్‌రావుకు ఏకగ్రీవ తీర్మానపత్రాన్ని అందజేస్తున్న చిన్నకోడూరు రెడ్డి సంఘం నాయకులు

సిద్దిపేట, అక్టోబర్ 16: సిద్దిపేట అభివృద్ధిలో మేము సైతం భాగస్వాములమవుతామని, మంత్రి హరీశ్‌రావు వెంటే ఉంటామని చిన్నకోడూరు రెడ్డి సంఘం, పట్టణంలోని 2వ వార్డు నర్సపురం రైతు సంఘం నాయకులు ఏకగ్రీవ తీర్మానం చేసి మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు అందించారు. ఈ సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకులు మణికాంత్‌రెడ్డి, గూడ మహేందర్‌రెడ్డి, ఎస్‌పీవో రైతు సొసైటీ డైరెక్టర్లు మాధవరెడ్డి, రాపోల్ శ్రీనివాస్‌రెడ్డితోపాటు 50 మంది బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. చిన్నకోడూరు రెడ్డి సంఘం అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానాన్ని మంత్రి హరీశ్‌రావుకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల శ్రేయస్సు కోసం పాటుపడే నాయకులని, రైతుబంధు ప్రతి సంవత్సరం పెంచుతూ ఏడాదికి రూ.16 వేలు అందజేయనున్నట్లు తెలిపారు. అగ్రవర్ణ పేద పిల్లల కోసం గురుకులాలను ఏర్పాటు చేస్తామన్నారు. తనపై చూపే ప్రేమను, ఆప్యాయతను గుండెల్లో పెట్టుకున్నానన్నారు.

# హరీశన్నకే మా ఓటు

**ఏకలవ్య మిత్రమండలి ఏకగ్రీవ తీర్మానం**



బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట, అక్టోబర్ 16: సిద్దిపేట అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రతి ఒక్కరి సంక్షేమానికి శ్రమిస్తున్న ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు తమ ఓటు అంటూ ఏకలవ్య మిత్ర మండలి సిద్దిపేట జిల్లా సంఘం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ సందర్భంగా ఏకలవ్య మిత్ర మండలి జిల్లా అధ్యక్షుడు బండి యాదయ్య ఆధ్వర్యంలో 60 మంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ ఏ కష్టమొచ్చినా స్పందించే గొప్ప నాయకుడు మంత్రి హరీశ్‌రావు అన్నారు. లక్షా 50 వేల ఓట్ల మెజార్టీ కోసం కృషి చేస్తామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఎరుకల జాతిని పట్టించుకోలేదని ఆరోపించారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక సంస్కరణలు చేసి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో భాగస్వామ్యం కల్పించారన్నారు. కార్యక్రమంలో నాయకులు కూరాకుల కనకయ్య, వనం మల్లేశం, బండి మల్లేశం, సోమయ్య, జంపయ్య, సంజయ్, శ్రీనివాస్, నాగరాజు, మల్లేశ్, మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలను ఆదరిస్తున్న సీఎం కేసీఆర్

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి**



బీఆర్ఎస్‌లో చేరిన నేతలతో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

మిరుదొడ్డి, అక్టోబర్ 16: సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకొని ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల పరిధిలోని అల్వాల గ్రామానికి చెందిన యువకులు మామిడి ప్రసాద్, మామిడి భిక్షపతి, కర్ణాకర్, రాజుతోపాటు పలువురు కోఆప్షన్ సభ్యుడు ఎండీ.అహ్మద్ ఆధ్వర్యంలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజారంజక మేనిఫెస్టోకు ఆకర్షితులై గ్రామాల్లోని యువకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటామన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు చెప్పే మోసపూరిత మాటలను నమ్మవద్దని, కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రానికి తల్లిలాంటి పార్టీ సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సజావుగా ఎన్నికలు జరగాలి

దుబ్బాక, అక్టోబర్ 16: నిబంధనలు పక్కాగా అమలు చేసి సజావుగా ఎన్నికలు జరిగేందుకు కృషి చేయాలని నియోజకవర్గ అధికారులకు దుబ్బాక రిటర్నింగ్ అధికారి గరిమా అగర్వాల్ సూచించారు. సోమవారం ఆర్వో(రిటర్నింగ్ అధికారి) కార్యాలయంలో నియోజకవర్గంలోని ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లకు తాగునీరు, ప్రాథమిక వైద్య సౌకర్యం, టెంట్ వసతులు కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకునేలా ఓటర్లలో చైతన్యం నింపాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పట్టుదలతో విద్యనభ్యసించాలి

**అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**

మిరుదొడ్డి, అక్టోబర్ 16: విద్యార్థులు చిన్ననాటి నుంచి పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆకాంక్షించారు. మిరుదొడ్డి మండల పరిధిలోని అల్వాల – చెప్యాల గ్రామాల శివారుల్లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు సిద్దిపేట–కామారెడ్డి జిల్లాలకు చెందిన 12 గురుకులాలకు చెందిన 1020 మంది విద్యార్థులకు జోనల్ మీట్ ఉత్సవ క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన జోనల్ మీట్ ఉత్సవ క్రీడల ముగింపు కార్యక్రమానికి అదనపు కలెక్టర్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల సంయుక్త కార్యదర్శి అనంతలక్ష్మి, సిద్దిపేట ఆర్‌సీవో నిర్మల, ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, సుజాత, వేధాంత చారి, కల్పన, లక్ష్మాంజలి, ప్రియదర్శిని, ఉషాకిరణ్ పాల్గొన్నారు.



కప్పు అందజేస్తున్న అదనపు కలెక్టర్

**ఓటర్లకు సకల వసతులు కల్పించాలి**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవాంతరాలు జరుగకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. సోమవారం మండల కేంద్రమైన మిరుదొడ్డిలోని పోలింగ్ బూత్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జడ్పీ పాఠశాల ప్రహరీని త్వరితగతిన నిర్మించి గేటు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ బూతుల ఆవరణలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో మిరుదొడ్డి తహసీల్దార్ గోవర్ధన్, ఎంపీడీవో రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


APGVB **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్**

హెడ్ ఆఫీస్ : వరంగల్ | రీజినల్ ఆఫీస్ : సిద్దిపేట

**వేలం అమ్మకం ప్రకటన (బంగారం)**

దిగువ తెలిపిన వ్యక్తులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, వారు తమ రుణ ఖాతాలలో బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వారికి నోటీసులు పంపబడినవి. అందువల్ల **30-10-2023**న లేదా ఆలోగా బకాయి మొత్తాలు మరియు ఇతర ఛార్జీలు చెల్లించి తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విడిపించుకోవాల్సిందిగా వారు కోరబడుతున్నారు. విఫలమైనచో సదరు సెక్యూరిటీలు **30-10-2023న మ|| 03.00 గం.కు** లేదా తరువాత ఏదేని ఇతర అనుకూలమైన తేదీన బ్యాంక్ పూర్తి విచక్షణ మేరకు తదుపరి నోటీసు లేకుండా **సంబంధిత శాఖల** వద్ద బ్యాంక్ ఆవరణ వద్ద రుణగ్రహీత ఖర్చుతో బహిరంగ వేలంలో బ్యాంక్ ద్వారా విక్రయించబడతాయి.

| బంగారం రుణ ఖాతా నెం. | రుణగ్రహీత పేరు & చిరునామా | బంగారం గ్రాములలో | శాఖ పేరు |
|---|---|---|---|
| 73194451834 | **శ్రీ గొడుగు రాజు, తండ్రి: నర్సిములు,** ఇం.నెం. 1-51, వర్దరాజ్‌పూర్ గ్రామం, మర్కూక్ మండలం, సిద్దిపేట జిల్లా-502 281. | 15.00 గ్రాములు | ఎర్రవెల్లి-8211 |
| 73194409825 | **శ్రీ ఎట్టమైన నరేష్, తండ్రి: నర్సయ్య,** ఇం.నెం. 1-91, ఎర్రవెల్లి గ్రామం, మర్కూక్ మండలం, సిద్దిపేట జిల్లా-502 279. | 11.50 గ్రాములు | ఎర్రవెల్లి-8211 |
| 73193297859 | **శ్రీ పెర్కపెల్లి చిన్న రోశయ్య, తండ్రి: బాలయ్య,** ఇం.నెం. 3-12/0, చౌడారం గ్రామం, చిన్నకోడూరు మండలం, సిద్దిపేట జిల్లా-502 310. | 19.26 గ్రాములు | చిన్నకోడూర్-8188 |
| 73192716690 | **శ్రీమతి గొలిపల్లి కృష్ణవేణి, భర్త: లేట్ మాణిక్య రెడ్డి,** బిజిలీపూర్ గ్రామం, శివంపేట్ మండలం, మెదక్ జిల్లా-502 313. | 15.9 గ్రాములు | గోమారం-8195 |

**తేది: 16-10-2023, ప్రదేశం: సిద్దిపేట** సం/- **రీజినల్ మేనేజర్, APGVB, సిద్దిపేట రీజియన్.**